# కాంగ్రెస్ నాయకులకు తొత్తుగా మారిన ఘోష్ కమీషన్



❖ కాళేశ్వరాన్ని నిండా ముంచే ప్రయత్నం చేసిన కాంగ్రెస్.

❖ కాళేశ్వరం కోసం లక్షల ఎకరాల్లో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం : మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వేసిన ఘోష్ కమీషన్ చెల్లదని ఇది రాజ్యాంగ విరుద్ధంగా ఉన్న కమీషన్ అని కేసీఆర్, హరీష్ రావులపై చేసిన ఆరోపణలు చెల్లవని హైకోర్టు తీర్పు ఇవ్వడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టని మాజీ రాజ్యసభ సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు.

గురువారం బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్రెడ్డి ఏ ఒక్క మాట కూడా సరిగా మాట్లాడడని నేడు కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో సెక్షన్ 80, 8బి ప్రకారం చట్ట విరుద్ధంగా కేసీఆర్, హరీష్ రావులపై నిందారోపణలు చేయడం తగదని హైకోర్టు తీర్పు చెప్పడం జరిగిందన్నారు. రేవంత్రెడ్డి, నీటి పారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మాట్లాడిన మాటలు తప్పుడు మాటలని ఈ తీర్పుతో తేలి పోయిందని పీసీసీ రూపొందించిన ఈ ఘోష్ కమీషన్ కాంగ్రెస్ నాయకులకు తొత్తులుగా మారి లేని పోని ఆరోపణలు చేశారన్నారు.

కాళేశ్వరం అంటే ఒక మేడిగడ్డ కాదని 210 కీ.మీ సోరంగం, బ్యారేజ్లు, లిఫ్టులు, కెనాల్స్ కాళేశ్వరంలో బాగమని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంకు ఖర్చు అయింది రూ 94 వేల కోట్లని వారే చెప్పి ఇప్పుడు లక్ష కోట్ల అవినీతి జరిగిందనడం సరి కాదన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ ఎంపీపీ నెమ్మది బిక్షం, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆకుల లవకుశ, నాయకులు బండారు రాజా, బొమ్మగాని శ్రీనివాస్, తూడి నరసింహారావు, బెల్లంకొండ యాదగిరి, కోడి సైదులు, ముదిరెడ్డి అనిల్ రెడ్డి, అమరవాది శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.




## అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు : జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు వచ్చేలా చూడాల్సిన బాధ్యత జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ పై ఉందని, అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడిటేషన్ కార్డు త్వరలో అందజేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం తన చాంబర్లో జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే గురుతర బాధ్యత పత్రికలు, చానళ్లపై ఉందని, అలాంటి విధులు నిర్వహించే జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డులు అర్హత ఉన్న వారికి అందాలని, ఆ విధంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈనెల 24వ తేదీ శుక్రవారం సాయంత్రం లోగా దరఖాస్తు చేయని పాత్రికేయులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్లైన్లో దరఖాస్తు చేయాలని కలెక్టర్ సూచించారు. నూతనంగా ఎంపికైన అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, వజ్జే వీరయ్య, షేక్ సైదా, కోల నాగేశ్వరరావు, ఎండి.ఖలీల్ అహ్మద్, డాక్టర్ బంటు కృష్ణ, రెబ్బ విజయకుమార్, శంకరమంచి రవీందర్ శర్మ, బత్తుల మల్లికార్జున్, బుక్క ఉపేందర్ లకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుచరిత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ దర్శనం మల్లేశం, జిల్లా పౌర సంబంధాల అధికారి వల్లోజి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# వైద్యులు రోగులకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలి : జిల్లా కలెక్టర్



❖ హుజుర్ నగర్ ఏరియా ఆసుపత్రికి ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

❖ తనిఖీ సమయంలో అందుబాటులో లేని డాక్టర్లు

❖ డాక్టర్ల గైర్హాజరు పట్ల కలెక్టర్ ఆగ్రహం

**దశ సూర్యాపేట ప్రతినిధి :** ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు రోగులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని, లేదంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు. గురువారం హుజూర్ నగర్ (ప్రాంతీయ వైద్యశాల) ఏరియా ఆసుపత్రికి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ ఆసుపత్రిని తనిఖీ చేసిన సమయంలో డాక్టర్లు అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత మంది సమయం కాకముందే విధుల నుంచి వెళ్లిపోవడంపై కలెక్టర్ వివరాలను ఆరా తీశారు. అనంతరం డయాలసిస్ కేంద్రం, బ్లడ్ బాంక్ కేంద్రలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు విధి నిర్వహణలో సమయానికి రోగులకు అందుబాటులో ఉండాలని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఓపి విభాగంలో సమయపాలన పాటించని డాక్టర్లను, కాంట్రాక్టు డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని సంబంధిత సూపరెండేంట్ ని ఆదేశించారు. ఇందుకు సంబంధించి పూర్తి నివేదికను అందించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని.

గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని. సాధారణ ప్రసవాలు అధికంగా జరిగేలా అవగాహన కల్పించాలని సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న ఓపి బ్లాక్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం సిటీ స్కాన్ మిషన్ పని తీరును పర్యవేక్షించారు. టి హబ్ నిర్వహణలో ఉన్న లోపాలను అధికారులతో మాట్లాడి తక్షణమే సమస్యను పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు, సూపరెండేంట్ డాక్టర్ శ్రవణ్ కుమార్, ఆర్ఎంఓ డాక్టర్ రవి కుమార్, గైనకాలజిస్ట్ డాక్టర్ వనజ, వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్లు, శానిటేషన్ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు అందేలా కృషి చేస్తాం



❖ జిల్లా అక్రిడేషన్ కమిటి, TUWJ(IJU) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చలసాని శ్రీనివాసరావు.

**దశ, సూర్యాపేట ప్రతినిది :** అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు వచ్చేలా చూడాల్సిన బాధ్యత జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ పై ఉందని అందుకు TUWJ(IJU) నాయకత్వం పూర్తి బాధ్యత వహిస్తుందని జిల్లా అక్రిడేషన్ కమిటి, TUWJ(IJU) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చలసాని శ్రీనివాసరావు అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన అక్రిడేషన్ కమిటి సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో TUWJ (IJU) నాయకత్వంలో అర్హులైన ప్రతిఒక్కరికి అక్రిడిటేషన్ కార్డులు అందేలా చూస్తామని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే గురుతర బాధ్యత పత్రికలు, చానళ్లపై ఉందని, అలాంటి విధులు నిర్వహించే జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డులు అర్హత ఉన్న వారికి అందాలని, ఆ విధంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ, TUWJ(IJU) నాయకత్వం కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా టీయూడబ్ల్యూజే ఐజేయు తరపున ఎక్కువ మంది సభ్యులు ఉండేలా అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకత్వానికి, సమాచార శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోల నాగేశ్వరరావు, డాక్టర్ కృష్ణ బంటు, శంకరమంచి రవీందర్ శర్మ,ఎండి.ఖలీల్ అహ్మద్, రెబ్బ విజయకుమార్, బత్తుల మల్లికార్జున్, షేక్ సైదా, బుక్క ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా రమణారెడ్డి



**దశ నేరేడుచర్ల :** హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నేరేడుచర్ల కు చెందిన రెడ్డి మల్ల వెంకట రమణారెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన వెంకటరమణారెడ్డిని పలువురు న్యాయవాదులు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై నేడు ప్రమాణస్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టిన వెంకటరమణారెడ్డిని స్థానికులు పలువురు అభినందించి భవిష్యత్తులో ఇంకా ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పుస్తక దినోత్సవం




**దశ నేరేడుచర్ల :** 2025-26 విద్యా సం. ముగింపు సందర్భంగా పిఎంశ్రీ జిల్లాపరిషత్ఉన్నతపాఠశాల నేరేడుచర్లనందు నిర్వహించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయ సమావేశానికి ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అధ్యక్షత వహించి మాట్లాడారు పిల్లల క్రమశిక్షణ,విద్యావికాసానికి తల్లిదండ్రులపాత్ర సైతం కీలకమైందని ప్రస్తుత వేసవి సెలవుల్లో కుటుంబమే పాఠశాల కావాలన్నారు,విద్యార్థులు దుష్ప్రభావాలకు లోనుకాకుండా చూడాలన్నారు. వారి ఆరోగ్యం, ప్రమాదాలపట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు విద్యార్థులు అభ్యసన సామర్థ్యాలను వివరించి ప్రగతి పత్రాలను ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి ఎం. బాలు చేతులమీదుగా అందించారు. అనంతరం “ప్రపంచ పుస్తక దినోత్సవం” పురస్కరించుకొని నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి, దాత పొలిశెట్టి వెంకటేశ్వర్లు విద్యార్థుల భాషానైపుణ్యాల సాధన మరియు దస్తూరి మెరుగుపరుచుకొనుటకు చేతివ్రాత పుస్తకాలను 50 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాషోపాధ్యాయులు బికోజి, రామ్మూర్తి, బాలు, నాగమణి, రషీద్ ఖాన్, నరసింహారావు, ఎన్ వి అష్రోన్ తో పాటు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## సీటీలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

❖ టీపీసీసీ జనరల్ సెక్రటరీ పృథ్వీ చౌదరి



**దశ, హైదరాబాద్:** హైదరాబాద్ సీటీ పరిధిలో ఎల్.బి.నగర్ నియోజకవర్గం పరిధిలో బూత్ లెవల్‌లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ పృథ్వీ చౌదరి అన్నారు. గురువారం ఎల్‌బీ నగర్‌లో జరిగిన సమావేశంలో ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీ, ఛైర్మన్ రామ్, కో ఆర్డినేటర్, ఛైర్మన్ వెన్నెల అలాగే డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. బూత్ స్థాయి ఏజెంట్ల ఎంపిక మరియు క్షేత్ర స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడం వంటి అంశాలపై నాయకులకు, కార్యకర్తలకు అవగాహన కల్పించారు. రాబోవు కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించే విధంగా క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల పని చేయాలన్నారు.

## నకిలీ విత్తనాల మాఫియాపై ఉక్కుపాదం!



**దశ, ఆసిఫాబాద్ :** ఆసిఫాబాద్ జిల్లాలో నకిలీ, నిషేధిత విత్తనాల విక్రయంపై ఇక సహనం ఉండదని జిల్లా కలెక్టర్ కె. హరిత స్పష్టం చేశారు. వానాకాలం సీజన్ నేపథ్యంలో విత్తనాల సరఫరా నుంచి విక్రయం వరకు ప్రతి దశపై కఠిన నిఘా ఉంచుతామని తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆర్డీఓ లోకేశ్వర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, డిఎస్పీ మసీనొద్దీన్ తదితర అధికారులతో కలిసి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని సోదా చేయాలని ఆదేశించారు. విత్తన దుకాణాలు, గోదాములపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, అనుమతులు లేకుండా వ్యాపారం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. నకిలీ విత్తనాల నియంత్రణ కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న BRS నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ



**దశ, అశ్వారావుపేట :** అశ్వారావుపేట మండలం నారాయణపురంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామ , రమా సత్యనారాయణ స్వామి వార్ల ఆలయంలో స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ & ధ్వజారోహణ కార్యక్రమానికి ఆలయ కమిటీ, గ్రామస్థుల ఆహ్వానం మేరకు BRS నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ గురువారం హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలలో గ్రామస్థులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి అనుగ్రహంతో గ్రామస్థులు, ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు సున్నం నాగమణి, నాయకులు చందా లక్ష్మినరసయ్య, బిర్రం వెంకటేశ్వరరావు, నల్లపు రామారావు, చందా మధు , సురేష్, పలువురు నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మరో ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యాయత్నం



**దశ, భద్రాచలం:** భద్రాచలం ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న డి.లింగారెడ్డి గురువారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. ఆర్టీసీ కార్మికులు సమ్మెలో భాగంగా లింగారెడ్డి అనే డ్రైవర్ మనస్తాపం చెంది పురుగుమందుతాగటంతో గమనించిన తోటి కార్మికులు వెంటనే భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిసింది. కాగా ఆర్టీసీ కార్మికులు సమ్మె చేపట్టి రెండవరోజు కావడం రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికి ముగ్గురు డ్రైవర్లు ఆత్మహత్యాయత్నం చేయడం గమనార్హం.

## శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు



**దశ నేరేడుచర్ల:** నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీరాముడి జన్మ నక్షత్రం పునర్వసు నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు, వేద పండితులు ఆమంచి ఉపేంద్ర శర్మ ఆధ్వర్యంలో విశ్వక్సేన పూజ, ఆవు పాలు, ఆవు నెయ్యి, ఆవు పెరుగు, తేనే, వివిధ రకాల పండ్లరసాలతో అభిషేకాలు చేసి నీరాజనం మంత్రపుష్పం, పుష్పార్చన తదితర పూజా కార్యక్రమాలను సంప్రదాయ సిద్ధంగా నిర్వహించారు, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు, ఈ పూజా కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, పులిజాల వెంకటరమణారావు, చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి, తాటికొండ వెంకటరెడ్డి, ఉప్పల కృపాకర్, తాటికొండ సత్యనారాయణ రెడ్డి, జెట్టి వెంకన్న, మా శెట్టిసైదయ్య, కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్ ,పొనుగోటి జంగారావు, ఉమ్మడి సైదిరెడ్డి, తాటికొండ సత్యనారాయణ రెడ్డి, కొక్కండ్లవెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ కుట్రల కోటలు బద్దలు

❖ *హైకోర్టు తీర్పుతో కేసీఆర్ గారి పవిత్రత మరోసారి నిరూపితం*

❖ *ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్*

**దశ, ఖమ్మం ప్రతినిధి:** తెలంగాణ సాధకుడు, అపర భగీరథుడు కేసీఆర్ గారిని రాజకీయంగా ఎదుర్కోలేక, అబద్ధపు విచారణ కమిషన్లతో బద్నాం చేయాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి న్యాయస్థానం సాక్షిగా గట్టి చెంపదెబ్బ తగిలిందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఘాటుగా విమర్శించారు. నేడు ఖమ్మం తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్ వైఫల్యాలను, రేవంత్ రెడ్డి కుట్రలను ఎండగట్టారు. తెలంగాణ అంటేనే ఒక పోరాటం. ఆంధ్రా పాలకుల అణచివేతలో, ఆత్మగౌరవం కోల్పోయి బతుకుతున్న తెలంగాణ సమాజానికి 'జై తెలంగాణ' అనే నినాదంతో ప్రాణం పోసిన గొప్ప నాయకుడు కేసీఆర్ గారు. ప్రతి తెలంగాణ బిడ్డ గుండెల్లో ఉద్యమ సెగను రగిలించి, ఢిల్లీ పీఠాన్ని కదిలించి స్వరాష్ట్రాన్ని సాధించిన చరిత్ర ఆయనది. కేసీఆర్ ఒక వ్యక్తి కాదు.ఆయన తెలంగాణ పునర్నిర్మాణానికి పునాది. రైతును రాజును చేయాలనే లక్ష్యంతో కేసీఆర్ రైతుబంధు, రైతుబీమా ఇచ్చి వ్యవసాయాన్ని పండుగ చేశారు. కానీ నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు ఏళ్లు కావస్తున్నా రైతులకు దిక్కులేదు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పేరుకుపోయింది, బస్తాల్లేవు, లారీల్లేవు, చివరకు రైతుల చేతికి డబ్బులు వచ్చే పరిస్థితి లేదు. రైతాంగాన్ని నట్టేట ముంచిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం త్వరలోనే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు." ఈ మీడియా సమావేశంలో జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, సీనియర్ నాయకులు & ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, జిల్లా మైనార్టీ నాయకులను తాజుద్దీన్, నాయకులు ముత్యాల వెంకటప్పారావు, ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, ఈదుల రాజేష్, బెల్లంకొండ గోపి, నాయకులు మహమ్మద్ రఫీ, కృష్ణ ప్రసాద్, పోలిపాంగు వెంకట్, మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## పినపాకలో కలెక్టర్ విస్తృత పర్యటన

❖ *పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీలన*



**దశ, పినపాక:** పినపాక మండలంలో గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో ఏడూళ్లబయ్యారం, పోతురెడ్డిపల్లి, బోటిగూడెం గ్రామ పంచాయితీలలో ఐకేపీ, పీఏసీఎస్, డీసీఎంఎస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో చేస్న ఏర్పాట్ల పట్ల అక్కడి అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు, సివిల్ సప్లయ్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు, అనంతరం గోపాల్‌రావుపేటలో నిర్మిస్తున్న బీసా గురుకులం భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. సంబంధిత అధికారులతో పాటు కాంట్రాక్టర్తో మాట్లాడి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులు నాణ్యత పాటిస్తూ, వేగం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక తహసిల్దార్, జి.శ్రీనివాస రెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏఓ వెంకటేశ్వరరావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## మహా ధర్నా జయప్రదం చేయండి

❖ *ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు*

**దశ, ఖమ్మం :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల వద్ద మొక్కజొన్న తక్షణమే BRS పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు కోరారు. గురువారం ఆయన పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు నశించాలన్నారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలన్నారు. ధర్నాచౌక్ వద్ద రేప జరగబోయే మహాధర్నా కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, MLC తాతా మధుసూదన్ రావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, జిల్లా మాజీ చైర్మన్లు మరియు పార్టీ సీనియర్ నాయకులు, అన్ని మండలాల అధ్యక్షులు సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొనాలని కోరారు.

## రెడ్డీస్ కళ్యాణ మండపానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



❖ *అతిథులుగా పాల్గొన్న పినపాక, భద్రాచలం ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్‌రావులు*

**దశ, మణుగూరు:** రెడ్డీస్ సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో మణుగూరు మండలంలోని రైల్వే స్టేషన్ తోగ్గుడెం రోడ్ వద్ద నిర్మించబడనున్న రెడ్డీస్ కళ్యాణ మండపానికి రెడ్డీ సంక్షేమ సమాఖ్య మణుగూరు మండల అధ్యక్షులు నాసిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతులమీదుగా పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ అభివృద్ధి దిశగా ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ప్రాధాన్యత కలిగినవని, కళ్యాణ మండపం ద్వారా సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు మంచి వేదిక లభిస్తుందని పేర్కొన్నారు. సమాఖ్య సభ్యులను అభినందిస్తూ, భవనం నిర్మాణం నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ మణుగూరు ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజలకు రెడ్డీస్ సంక్షేమ సమాఖ్య చేపట్టిన ఈ శుభకార్యాన్ని అభినందిస్తూ, నిర్మాణ పనులకు తన సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మణుగూరు రెడ్డీ సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు నాసిరెడ్డి భాస్కర్‌రెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, గాయం అవినాష్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, మైత్రి వెంకటరెడ్డి, సామా శ్రీనివాసరెడ్డి, బద్దం శ్రీనివాసరెడ్డి, ఉడుముల లక్ష్మిరెడ్డి, తిరుపతిరెడ్డి, గణేష్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, తరుణ్ రెడ్డి, పోతురెడ్డి వెంకటేశ్వరెడ్డి, సమాఖ్య ప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి





❖ *అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావులు*

**దశ, మణుగూరు:** మణుగూరు మండలం లంకమల్లారంలో ఉన్న అప్గ్రేడ్ చేసిన ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్లో(బాలికల) రూ.2.70 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన డార్మిటరి బ్లాక్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో కలిసి ఘనంగా ప్రారంభించారు. అలాగే, కళాశాల పరిసర ప్రాంతంలో రూ.1 కోటి అంచనా వ్యయంతో నిర్మించబడనున్న బీటీ రోడ్ పనులకు శంకుస్థాపన చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గిరిజన బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మెరుగైన వసతి సదుపాయాలు కల్పించడం ద్వారా విద్యార్థినులు మరింత ఉత్తమ ఫలితాలు సాధిస్తారని పేర్కొన్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మణుగూరు ప్రాంతంలో విద్యా మరియు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, జిల్లా విద్యాశాఖ అధికారులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా DCC అధ్యక్షులు తోట దేవి ప్రసన్న, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళా నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## మణుగూరు డిపో ఎదుట ఆర్టీసీ కార్మికులు ధర్నా

**దశ, మణుగూరు:** సిద్దిపేట ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్యాయత్నానికి నిరసనగా ప్రభుత్వ మొండి వైఖరిని వ్యతిరేకిస్తూ మణుగూరు ఆర్టీసీ డిపో ఎదుట మణుగూరు కార్మిక జేఏసీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ఆర్టీసీ సంస్థను కాపాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

### ఆర్టీసీ కార్మికులకు మద్దతు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు..

మణుగూరు డిపోలో సమ్మెలో పాల్గొన్న కార్మికులకు మద్దతు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు, టౌన్ అధ్యక్షుడు కుంట లక్ష్మణ్, మాజీ జెడ్పిటిసి పోశం నరసింహారావు, వట్టం రాంబాబు, అడప అప్పారావు, యాదగిరి గౌడ్, ముద్దంగుల కృష్ణ. వేల్పుల సురేష్, తురక రామకోటి, రవి, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

